జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 20 ఏప్రిల్ 2026 పేజీలు : 8



## తెలంగాణ జాగృతి పార్టీలో చేరిన బోథ్ మాజీ ఎమ్మెల్యే





# ఆదివాసి గిరిజన గుండెల్లో చెరగని నెత్తుటి మరక

### ఇంద్రవెల్లి ఘటనకు 45 ఏళ్లు

- నాడు నిర్బంధాలు నిషేధాజ్ఞల మధ్య అమరవీరుల సంస్మర ణ సభలు
- నేడు స్వేచ్ఛాయుత వాతావర ణం లో అమరవీరుల ఘ ణం గా నివాళి
- నేటికీ నెర వేరని ఆ ఇంద్రవెల్లి అమరవీరుల ఆకాంక్షలు

*జల్, జంగల్, జమీన్ నినాదం తో ఆదివాసి గిరిజనుల విము క్తి కోసం పోరాడి అమరులైన ఆదివాసి గిరిజనుల అమర వీ రులకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది ఇంద్రవెల్లి స్థూపం. ఆదివాసి గిరిజనుల గుండెల్లో చెరగని ఆ రక్తపు మరక కు ని లువెత్తు సాక్ష్యం.*

5





## మ్యూల్ అకౌంట్స్ లేకుండా పూర్తి జాగ్రత్తలు పాటించాలి



- జిల్లాలో సైబర్ క్రైమ్ జరగ కుండా సమిష్టి కృషితో పని చేయాలి
- ప్రజల ఆర్థిక రక్షణకై, నేరాల నియంత్రణకు కృషి చేద్దాం
- భద్రతా అంశాలలో ఎలాంటి జాప్యం వహించవద్దు
- మోషన్స్ సెన్సార్స్, సీసీటీవీ కెమెరాల పనితీరుపై సెల్ఫ్ ఆడిట్ చేసుకోవాలి
- జిల్లాలోని అన్ని జాతీయ బ్యాంకు మేనేజర్లు, అధికారులతో సమావేశం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## మహిళలపై బీజేపీ కపట ప్రేమ

- బిల్లులు వీగిపోతాయని బిజెపికి ముందే తెలుసు
- ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్



# మహాత్మా బసవేశ్వర్ ఆశయాలే సమాజ ప్రగతికి మార్గం

**సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**-- మాజీ ఎంపీటీసీ సొంటకే గజానంద్**



**ఏప్రిల్ 19, 2026 (ప్రజా జ్యోతి)** మహాత్మా బసవేశ్వర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని మాజీ ఎంపీటీసీ సొంటకే గజానంద్ పిలుపునిచ్చారు. బసవేశ్వర్ జయంతి సందర్భంగా బజార్ హత్నూర్ మండలంలోని భోసర గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 12వ శతాబ్దానికి చెందిన ప్రముఖ సమాజ సంస్కర్త, తత్వవేత్తగా బసవేశ్వర్ గారు సమానత్వం, న్యాయం, శ్రమ గౌరవం వంటి విలువలను సమాజంలో బలంగా ప్రోత్సహించారని పేర్కొన్నారు. కర్ణాటకలోని బాగేవాడిలో జన్మించిన ఆయన, కల్యాణి రాజు బిజ్జల రాజు దర్బారులో ప్రధానమంత్రిగా సేవలందించినట్లు వివరించారు. బసవకల్యాణలో స్థాపించిన అనుభవ మంటపం ప్రపంచంలోని తొలి ప్రజాస్వామ్య వేదికగా గుర్తింపు పొందిందని, ఇందులో కుల, మత, స్త్రీ--పురుష భేదాలు లేకుండా చర్చలు జరిగేవని తెలిపారు. అక్క మహాదేవి, అల్లమ ప్రభు వంటి సంతులు కూడా ఈ వేదిక ద్వారా ఎదిగారని గుర్తుచేశారు. కులవ్యవస్థ, ఆచార వ్యవహారాలకు వ్యతిరేకంగా పోరాడిన బసవేశ్వర్ గారు అంతర్జాతి వివాహాలను ప్రోత్సహించి సమాజంలో సమానత్వానికి బాటలు వేసారని పేర్కొన్నారు. దేవాలయాల్లో విగ్రహారాధనకు బదులుగా ప్రతి ఒక్కరూ మెడలో ఇష్టలింగం ధరించి "శరీరమే దేవాలయం" అనే భావనను ప్రజల్లో వ్యాప్తి చేసినట్లు తెలిపారు. బసవేశ్వర్ గారు వీరశైవ లింగాయత మత స్థాపకులు కాకపోయినా, ప్రాచీన వీరశైవ తత్వాన్ని సంస్కరించిన మహా సంస్కర్తగా నిలిచారని, నైతికత, సమానత్వం, శ్రమ విలువలపై ఆధారపడి ధార్మిక ఆలోచనలను విస్తరించినట్లు చెందపురే శేషారావు అన్నారు. అందువల్ల ఆయనను లింగాయత ఉద్యమ పితామహుడిగా భావిస్తారని తెలిపారు. సుమారు 900 సంవత్సరాల క్రితమే ప్రజాస్వామ్యం, స్త్రీ సమానత్వం, శ్రమ గౌరవం కోసం పోరాడిన భారతదేశపు తొలి గొప్ప సంస్కర్తల్లో బసవేశ్వర్ గారు ఒకరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు భోసర సర్పంచ్ సుభాస్, వర్డ్ మెంబర్ దత్తత్రి, చెందపురే శేషారావు, సొంటకి శంకర్, గాడ్వే రామ్, వారే ప్రసాద్, చెందపురే బాలాజీ, దిగంబర్, శివలింగ్ సూర్యకాంత్, గణేష్, జా. మారుతి, ధనరాజ్ ,సురేశ్, రుషికేశ్, గాడ్వే మారుతి, క్రిష్ణ, భీంరావు, తదితరులు భోసర గ్రామ ప్రజల పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణ ఉంటే అన్ని రంగాల్లో రానిస్తారు

**అనాథ పిల్లలకు ఉచిత విద్యా పాఠశాల యజమాన్యఉదార స్వభావం,**

**మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు రాసత్యం**





**ఖానాపూర్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి ) :** సమాజంలో అన్ని దానాల కన్నా విజ్ఞానాన్ని ప్రసాదించే విద్యా దానం గొప్పదని, పేద, అనాథ పిల్లలకు తమ వంతుగా కొందరికి ఉచితంగా విద్యా బోధన చేయటం ప్రైవేట్ పాఠశాల యజమాన్య ఉదార స్వభావమని నిర్మల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం అన్నారు. ఖానాపూర్ పట్టణంలోని శ్రీ విశ్వశాంతి గురుకుల విద్యాలయం 22 వ వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లాభక్ష లేకుండా, సేవ హృదయంతో పని చేయటం, ప్రతి సంవత్సరం దాదాపు 20 మంది పిల్లలకు ఫ్రీగా చదువు, హస్టల్, భోజనం వసతి కల్పించటం స్కూల్ నిర్వాహకులు గాద్నాపే సుభాష్ నిర్ణయం మంచిదని పేర్కొన్నారు. ప్రయివేట్ పాఠశాలలో ఫీజు కట్టకపోతే ఇబ్బందులు పెట్టిన వారు ఉన్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే అన్ని రంగాల్లో రానిస్తారని, క్రీడలు కూడ ముఖ్యం అని చెప్పారు. అయితే వివిధ రంగాలలో నిస్వార్థంగా ప్రజోపకరమైన సేవలు అందించిన వారికి పాఠశాల తరుపున వేదికపై ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఎంతో మంది విద్యార్థులకు నవోదయ గురుకుల సీట్లు ఈ పాఠశాల నుంచి అత్యధికంగా వచ్చిన విషయం పలువురు గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన అట, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కౌన్సిలర్లు సాజిద జమాల్, నిమ్మల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దయానంద్, బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ అంకం మహేందర్ కౌన్సిలర్ గుమ్ముల అశోక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్, గొర్రె గంగాధర్, జన్నారపు శంకర్, ప్రకాష్, రాజేశ్వర్, విద్యార్థుల తల్లితండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## అకాల వర్షం.. అన్నదాతకు తీరని కష్టం: కొనుగోలు కేంద్రాల్లో తడిసిన శనగలు



**నేరడిగొండ, ఏప్రిల్ 19( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనగ రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. మార్కెట్ యార్డుకు తీసుకొచ్చిన శనగలను సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో, వర్షానికి పంట తడిసి ముద్దవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అరకొరగా కొనుగోళ్లు.. అన్నదాత విలవిల:**

మండల వ్యాప్తంగా సుమారు 5 వేల క్వింటాళ్ల శనగలు కొనుగోలు చేయాల్సి ఉండగా, ప్రభుత్వం కేవలం 1500 గన్నీ సంచులను మాత్రమే పంపి చేతులు దులుపుకుందని రైతులు మండిపడుతున్నారు. సంచుల కొరత సాకుతో కొనుగోళ్ల నిలిపివేయడంతో, వేలాది క్వింటాళ్ల పంట మార్కెట్ యార్డులోనే పేరుకుపోయింది.

**గాలివాన బీభత్సం:**

శనివారం రాత్రి వీచిన భారీ ఈదురుగాలులకు శనగ కుప్పలపై కప్పిన టార్పాలిన్లు (తాడిపత్రిలు) ఎగిరిపోయాయి. దీంతో కురిసిన వర్షానికి శనగలు తడిసిపోయి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. ఇంత జరుగుతున్నా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రైతుల డిమాండ్:**

"రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురుస్తుంటే, ప్రభుత్వం మాత్రం కొనుగోళ్లలో జాప్యం చేస్తోంది. వెంటనే సరిపడా గన్నీ సంచులను పంపి, నిలిచిపోయిన శనగ కొనుగోళ్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి" అని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## రైతులు తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దు

**త్వరలో ఉట్నూర్ ఇంద్రవెల్లి లో మక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**ఉట్నూర్, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి )** ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కృషితో మార్క్ ఫెడ్ ద్వారా ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లో మక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయని అదిలాబాద్ డిసిసిబి డైరెక్టర్ ఎస్పి రెడ్డి ఆదివారం విలేకరులతో తెలిపారు. యాసంగి పంటలో రైతులు పండించిన మక్కజొన్న ధాన్యాన్ని ప్రైవేట్ లో తక్కువ ధరకు అమ్మి నష్టపోకుండా త్వరలో ప్రారంభమయ్యే మక్కజొన్న కేంద్రాలకు విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. త్వరలో ప్రారంభమయ్యే మొక్కజొన్న కేంద్రాల ద్వారా మొక్కజొన్న క్వింటాల్ కు 2,400 మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందని డిసిసిబి డైరెక్టర్ సామ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రైతులు ప్రైవేట్ లో తక్కువ ధరకు విక్రయించి నష్టపోకూడదని ఆయన కోరారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసే కేంద్రాల్లో రైతులు పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని విక్రయించుకొని లబ్ధి పొందాలని డైరెక్టర్ ఎస్పి రెడ్డి రైతులకు కోరారు. త్వరలోనే ఈ కేంద్రాలను ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# మహిళలపై బీజేపీ కపట ప్రేమ

**బిల్లులు వీగిపోతాయని బిజెపికి ముందే తెలుసు**

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఉట్నూర్, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి )** కేంద్రం ప్రవేశపెట్టిన మూడు బిల్లులుమహిళ బిల్లు డీలిమిటేషన్, జన గణన, ఆమోదం కావని వీగిపోతాయని బిజెపి కేంద్ర ప్రభుత్వానికి ముందే తెలిసిందని, నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం ఉట్నూర్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహిళా బిల్లు ఆమోదంలో కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని బిజెపి పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేయడం జరుగుతుందని, బిజెపి పార్టీకి మహిళలంటే గౌరవం లేదని కపడ ప్రేమతో కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే విధంగా ప్రచారాలు చేస్తుందని, డీలిమిటేషన్, (పునర్విభజన) బిల్లు వల్ల దక్షిణాది ప్రాంత రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందే చెప్పారని ఆయన అన్నారు. బిజెపి నాలుగోసారి కేంద్రంలో అధికారంలో రావడానికి కుట్ర చేసిందని అన్నారు. 2023లో కేంద్రం నారీ సతీమణి పేరిట ప్రవేశపెట్టిన మహిళ బిల్లుకు పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆమోదం తెలపడం జరిగిందని అన్నారు. డీలిమిటేషన్ బిల్లుతో అన్యాయం జరుగుతుందని ఆ బిల్లును వ్యతిరేకించడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణలోని ఎంపీ ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా మహిళా బిల్లు ప్రవేశ పెట్టేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ ఆమోదం తెలుపుతుందని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన లో అన్యాయం జరిగిందని అన్నారు. బిజెపి పార్టీ నాలుగోసారి కేంద్రంలో అధికారంలో రావడానికి కుట్రతో ఈ బిల్లులు ప్రవేశపెట్టిందని ఆయన పేర్కొన్నారు. బిల్లుల వల్ల ఓబీసీలకు అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడున్న నియోజకవర్గస్థానాలు పార్లమెంటు స్థానాల ప్రకారంగా కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను ప్రకటించాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. చీకటి రాజకీయ జెండాగా అన్యాయం జరిగే విధంగా కుట్ర చేసినందుకే కాంగ్రెస్, విపక్షపార్టీలు ప్రవేశపెట్టిన బిల్లును వ్యతిరేకించాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బిజెపి పార్టీకి మహిళలపై గౌరవం లేదని ఆ పార్టీ తరపున మహిళా ప్రజాప్రతినిధులకు ఏమైనా ఉన్నత పదవులు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు రాష్ట్రపతి స్పీకర్ లాంటి పదవులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ జనని అన్నారు. బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ పై చేస్తున్న అసత్య ప్రచారాని ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇవిలేక సమావేశంలో ఆదిలాబాద్ డిసిసి ఉపాధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య, జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భానోత్ జై వంతరావు, ఉట్నూర్ మాజీ సహకార చైర్మన్ సామ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ బిరుదుల లాజర్,ఉట్నూర్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు ఆత్రం తిరుపతి, ఘన్పూర్ సర్పంచ్ మడావి ఆనందరావు,మాజీ సర్పంచులు మరుస కోల తిరుపతి, జాదవ్ జగదీష్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు మెస్రం భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నెట్ వర్క్ సిగ్నల్స్ లేక స్థంబిస్తున్న అత్యవసర సేవలు

ఆందోళన లో సెల్ ఫోన్ వినియోగదారులు

గత నాలుగు రోజులుగా ఎయిర్ టెల్ నెట్ వర్క్ డౌన్

నిలిచిన ఉపాధి హామీ పనులు, బ్యాంకింగ్ సేవలు

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వినియోగ దారులు



**సిరికొండ, ఏప్రిల్ 19: (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల పరిధిలోని. మారు మూల అనేక గ్రామాలకు నె ట్వర్క్ లేక సెల్ఫోన్ వినియో గదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకా కుండా అత్యవసరమైన పను లు కూడా పూర్తిగా నిలిచిపో తున్నాయి. కనీసం అత్యవ సర సమయంలో అంబులెన్స్ కు ఫోన్ చేస్తామన్న నెట్వర్క్ లేక ఫోన్లు మూగ బోతున్నాయి. ముఖ్యంగా మండలంలోని వాయిపేట్, ఫకీర్ నాయక్ తండా గ్రామాల్లో గత నాలుగు రోజులుగా ఎయిర్ టెల్నెట్ వర్క్ పూర్తిగా నిలి చిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. ఫోన్ లో సిగ్నల్స్ లేకపోవ డంతో అత్యవసర కాల్స్ కూ డా చేయలేని పరిస్థితి నెలకొం ది. దీంతో గ్రామస్తులు బయట ప్రపంచంతో సంబంధాలు కో ల్పోయినట్లయ్యిందని ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. నెట్వ ర్క్ సమస్య కారణంగా ప్రభుత్వ సేవల పై కూడా ప్రభావిత మవుతుంది. ముఖ్యంగా ఉపాధి హామీ పథకానికి సంబం ధించిన ఆన్ లైన్ హాజరు నమోదు చేయలేక పనులు నిలి చిపోయాయి. దీనివల్ల కూలీలకు ఉపాధి దెబ్బతింటోందని మేట్లు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. అదేవిధంగా బ్యాంకిం గ్ సేవలు, ఆన్లైన్ లావాదే వీలు, ఇతర డిజిటల్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి.ఈ సమస్యపై గ్రామస్తులు పలు మార్లు ఎయిర్ టెల్ టెక్నీషి యన్లకు, సంబంధిత అధికా రులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "వస్తున్నాం.. చూస్తున్నాం" అంటూ కాలయాపన చేస్తు న్నారని, కానీ సమస్య పరిష్కారానికి ఎవరూ ముందుకు రావడం లేదని గ్రామస్తులు ఆ రోపిస్తున్నారు. తక్షణమే సాంకేతిక బృందాన్ని పంపించి నెట్వర్క్ పునరుద్ధరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తు న్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్న సిబ్బందిపై ఉన్నతాధి కారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్ర మాలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు.

## చెట్టు నీడన హెచ్ పీ గ్యాస్ బుడ్డిల పంపిణి

పట్టించుకొని జిల్లా అధికారులు

ఖానాపూర్ లో డీలర్ నియమించాలి




**ఖానాపూర్, ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి) :** దేశంలోనే అతి పెద్ద గ్యాస్ కంపెనీ అయిన హేచ్పీ కంపెనీ సేవలు వినియోగ దారులకు ఇబ్బందికరంగా మారింది. కనీసం ఆ కంపెనీకి ఒక ఆఫిస్ రూమ్ కూడ లేని పరిస్థితి ఉంది. ఒక చెట్టు నీడన సిలెండర్ ఇవ్వటంతో కస్టమర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో హెచ్ పీ గ్యాస్ వినియోగదారులు గ్యాస్ బుడ్డి కావాలంటే ఎండలో నిలబడి వేచి చూడవలసిందే.. గతంలో నిర్మల్ నుండి హెచ్పీ డీలర్ వచ్చి సిలెండర్ లు ఇచ్చే వారు, వారి స్థానంలో కడెం కు చెందిన వారు వచ్చి సిలెండర్ బుడ్డిలు ఇస్తున్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ దగ్గర ఒక చెట్టు కింద సిలెండర్లు పంపిణి చేయటం గమనార్హం. సిలెండర్ బుక్ చేసుకున్నవారు మార్కెట్ యార్డ్ వద్దకు వచ్చి, బుక్ చేసుకున్న సిలెండర్ రాకపోవటంతో ఎంతో దూరం నుండి ఆటోలో వచ్చిన వారు తిరిగి ఇంటికి నిరుత్సాహంగా వెళు తున్నారు. ఒక బుక్ చేసుకున్న సిలెండర్ సకాలంలో రావటం లేదని వినియోగదారులు వాపోతున్నారు. మరో వైపు కనీసం ఆఫిస్ కూడ లేదని, ఇలా చెట్టు కింద సిలెండర్ ఇవ్వటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రం అయిన ఖానాపూర్ లో కొత్తగ హెచ్ పీ డీలర్ ను నియమించాలని కోరుతున్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన - ఎమ్మెల్యేలి



**నెరడిగొండ, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి ):** మొక్కజొన్న పండించే రైతులు దళారుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన కొనుగోలు కేంద్రాలను వినియోగించు కోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సూచించారు. ఆదివారం నెరడిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నాఫెడ్ తెలంగాణ రాష్ట్ర మార్కుఫెడ్ ఆధ్వర్యంలో పీఏసీఎస్ ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... అధికారిక ధరకే విక్రయించాలి:రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు దళారులకు అమ్మి నష్టపోకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సహకారం అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, పీఏసీఎస్ వ్యవసాయ శాఖ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మ్యూల్ అకౌంట్స్ లేకుండా పూర్తి జాగ్రత్తలు పాటించాలి

**జిల్లాలో సైబర్ క్రైమ్ జరగ కుండా సమిష్టి కృషితో పని చేయాలి**

**ప్రజల ఆర్థిక రక్షణకై, నేరాల నియంత్రణకు కృషి చేద్దాం**

**భద్రతా అంశాలలో ఎలాంటి జాప్యం వహించవద్దు**

**మోషన్స్ సెన్సార్స్, సీసీటీవీ కెమెరాల పనితీరుపై సెల్ఫ్ ఆడిట్ చేసుకోవాలి**

**జిల్లాలోని అన్ని జాతీయ బ్యాంకు మేనేజర్లు, అధికారులతో సమావేశం**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 19, (ప్రజా జ్యోతి)** జిల్లాలో సైబర్ క్రైమ్ అడ్డు కో వడానికి మరియు మ్యూల్ అ కౌంట్ లేకుండా చేయడానికి స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ అధ్యక్షతన అన్ని జాతీయ స్థాయి బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మా ట్లాడుతూ బాధితులను రక్షిం చే దిశగా అమాయకులను కాపాడే దిశగా జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టే కార్యక్ర మాలలో అన్ని బ్యాంకులు సమిష్టిగా కృషిచేసి ప్రజల ఆర్థిక నష్టాలను కాపాడు తామని పిలుపునిచ్చారు. ముఖ్యంగా నకి లీ ఆధారాలతో బ్యాంకు అకౌంట్ల ను తీస్తున్న వారిని గు ర్తించాలని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సైబర్ క్రైమ్ ద్వారా మోస పోతున్నవారిలో బాధితులు ఎక్కువ శాతం మహిళలు, విద్యార్థులు ఉన్నందున వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బ్యాంకర్లు కరెంటు అకౌంట్ జారీచేసే సందర్భంలో పూర్తి జాగ్రత్తలను సక్రమంగా పాటించాలని, సైబర్ క్రైమ్ నిందితులు వారిని సులువు గా మభ్యపెట్టి అమాయకులను డబ్బు ఆశ చూపి, నేరాలలో పాల్పడేలా ప్రోత్సహించడం జరుగుతుందని, వాటి పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నిందితుల ను పట్టుకోవడానికి బ్యాంకు అధికారుల సహకారం ఎంతగానో అవసరం ఉంటుందని, ఇలాగే మీ సహకారం జిల్లా పోలీసు వ్యవస్థకు కొనసాగాలని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద లావాదేవీలైన వెంటనే జిల్లా పోలీస్ యంత్రాంగానికి తెలియజే యాలని దాని ద్వారా బాధి తులకు త్వరితగతిన న్యాయం చేకూర్చ డం జరుగు తుందని తెలిపారు. బ్యాంకుల నందు హై సెక్యూరిటీ పద్ధతులను పాటించాలని అధునా తన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మోషన్స్ సెన్సార్, సిసి టివి కెమెరాలను ఏర్పా టు చేయాలని, అలారం వ్యవ స్థ పటిష్టంగా పనిచేస్తుందని ఎప్పటికప్పు డు తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో పలు రకాల సైబర్ క్రైమ్ నేరాలు జరుగుతున్న సందర్భంలో ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని తెలిపారు. ఆర్థిక నేరాలలో వెంటనే 1930కి సంప్ర దించినట్లయితే, నష్టపోయిన డబ్బును అకౌంట్లో నిలిపి ఉంచే విధంగా తగు చర్యలు చేప ట్టి తిరిగి బాధితులకు వచ్చే వి ధంగా జిల్లా పోలీసు వ్యవస్థ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సై బర్ క్రైమ్ బృందం చేచర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కోర్టు ద్వారా వచ్చిన ఉత్తర్వుల ను వెంటనే అమల్లోకి తెచ్చి బాధితులకు తిరిగి డబ్బులు వచ్చే విధంగా కృషి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆది లాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, టూ టౌన్ సీఐ నాగరా జు, డబ్లు పి ఎస్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, అన్ని బ్యాంకులో మేనేజర్లు అధికారులు సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్స్ మార్చ్ పాదయాత్ర లో నాటి మాట నిలబెట్టుకున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**కుమ్మరితాండా లో 6 లక్షల 53 వేల పరికరాలు అందించిన ఖానాపూర్ ఎమ్మెల్యే**

**ఉట్నూర్, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి )**పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో నాటి సిఎల్పీ నాయకులు నేటి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమ్మరితాండా వాసులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక వారి జీవనోపాధి కొరకై ఉపయోగపడే పరికరాలు అందిస్తామని మాట ఇచ్చారు, ఇచ్చిన మాట ప్రకారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మెరకు ఉట్నూర్ మండలంలోని కుమ్మరి తాండ లోఆదివారం ఖానాపూర్ ఎమ్మెల్యే 4 లక్షల 53 వేల రూపాయల మెషినరీ యంత్రాలు, మట్టి కొరకు 2 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బాధితులకు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడక ముందు సిఎల్పీ నేతగా బట్టి విక్రమార్క పాదయాత్ర చేసిన సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే అన్నారు.కుమ్మరి తాండా లో 200 కోట్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకొచ్చామని , మీ ఉరికి 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని ప్రజా ప్రభుత్వం పైన విష ప్రచారం చేసే బిఆర్ఎస్



నాయకులను 10ఎండ్లలో ఏమి ఇచ్చారో ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. ప్రజలందరూ ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పతకాలను గుర్తించి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో పులిమడుగు సర్పంచ్ దత్తారం రాథోడ్, బీసీ వెల్ఫేర్ అధికారులు గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత మనందరిది

**మండల విద్యాశాఖాధికారి కసావత్ బిక్కు**



**ఇచ్చోడ, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలను కాపా డుకునే బాధ్యత మనందరిద ని మండల విద్యాశాఖాధికారి కసావత్ బిక్కు అన్నారు.ఆది లాబాద్ జిల్లా ఇచ్చోడ మండ ల కేంద్రంలోని అడేగామ(కే)గ్రా మంలోని ప్రాథమిక పాఠశాల కు వాటర్ ప్యూరిఫైర్ ట్యాంక్, 40 బెంచీలు ఆదివారం ఇన్ఫి నిటీ ఫిన్‌కార్ప్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదిలాబాద్ శాఖ గృహ లోన్ అద్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత గా విద్యను ప్రోత్సహించే ల క్ష్యంగా ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ –సీఈఓ శ్రీకాంత్ రావు ల్కర్ గోప్ప సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలో ఈ సామాజిక సేవా విద్యా ప్రోత్సాహకాలు అందిస్థున్నారు. అందులో భాగంగానే ఇచ్చోడ మండల పరిధిలోని అడేగామ (కే) ప్రాథమిక పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ 100 లీటర్ల ట్యాంక్, 40 బెంచీలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఇన్ఫినిటీ ఫిన్‌కార్ప్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటె డ్ రిజినెల్ మేనేజర్ సోమ రామరెడ్డి, ఏరియా మేనేజర్ దేవి దాస్, అనిల్, బ్రాంచ్ మేనేజర్ దర్శనాల అశోక్,ఇచ్చోడ మండల విద్యా అధికారి కసావ త్ బిక్కు గ్రామ సర్పంచ్ రేసు అనుసూయ పోతారెడ్డి, ఉపసర్పంచ్ బద్దం రామ్ చందర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఇన్ఫినిటీ పిన్ కార్ఫ్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ అదిలాబాద్ బ్రాంచ్ వారిని గ్రామ ప్రజలు అభినందించారు.

# సైనిక పాఠశాలకు ఇచ్చోడ విద్యార్థి ఎంపిక

**ప్రతిభతో సీటు దక్కించుకున్న విద్యార్థి అనిరుద్ తేజ్**



**ఇచ్చోడ ఏప్రిల్ 19,(ప్రజా జ్యోతి)** పట్టుదల ఉంటే ఆకాశమే హ ద్దు అయినా అధి రోహించవ చ్చు అని నిరూపించాడు అని రుద్ తేజ్. ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన చైతన్య ప్ర కాష్ దంపతుల కుమారుడు అనిరుద్ తేజ్ ఒకటి నుండి 5 వ తరగతి వరకు మండల కేం ద్రంలో ని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యను అభ్యసించి ఈ విద్యార్థి ఆల్ ఇండియా లె వెల్ సైనిక స్కూల్ లో జరిగిన ఎంపిక పోటీ పరీక్షల్లోవిజయం సాధించి సీటు దక్కించుకు న్నాడు. దేశవ్యాప్తంగా నిర్వ హించే ఈ పోటీ పరీక్షల్లో 400 సీట్లు కు గాను సుమారు రెండు లక్షల మంది పరీక్ష రాయగా అందులో మిలటరీలో పనిచే సే వారి పిల్లలకు 90% రిజర్వే షన్ కాగా మిగిలిన 10% అంటే 40 మంది ఓపెన్ కేటగిరిలో ఈ విద్యార్థి సైనిక్ స్కూల్ కి సీటు సాధించాడు. దేశ వ్యాప్తం గా ఎంతో పోటీ పడే ప్రతిష్టా త్మకమైన రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ మీజోరాం రాష్ట్రంలో నీ ప్రవేశం సాధించి తన కు టుంబానికి ప్రాంతానికి పేరు తెచ్చారు. భారత రక్షణ మం త్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడి చే మిలిటరీ పాఠశాలల్లో సీటు సాధించడం సామాన్యమైన విషయం కాదు. అనిరుద్ తేజ్, సీటు సాధించడం కోసం ఎంతో కష్టపడ్డారు. పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు సాధించి మీజోరాం స్కూల్ వంటి బా ధ్యత విద్యా సంస్థలో తన స్థానాన్ని కాయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నల్ల ధర్మన్న మాట్లాడు తూ రంగు రంగుల పాఠశాల భవనాలు, ఖరీదైన యూనిఫార్మర్స్, సోషల్ మీడియాలో ప్రచారాలను చూసి మా స్కూల్లో నే ర్పించడం కాదు విద్యార్థుల చదువు, సంస్కారాలు చూసి నేర్పించడం మా బాధ్యత అని ఆయన అన్నారు.

# ఆదివాసి గిరిజన గుండెల్లో చెరగని నెత్తుటి మరక

## ఇంద్రవెల్లి ఘటనకు 45 ఏళ్లు

## నాడు నిర్బంధాలు నిషేధాజ్ఞల మధ్య అమరవీరుల సంస్మరణ సభలు

## నేడు స్వేచ్ఛాయుత వాతావర ణం లో అమరవీరుల ఘణంగా నివాళి

## నేటికీ నెర వేరని ఆ ఇంద్రవెల్లి అమరవీరుల ఆకాంక్షలు



**దేగల శంకర్ ఉమ్మడి ఆదిలా బాద్ బ్యూరో, ఎప్రిల్ 19, (ప్రజా జ్యోతి)** జల్, జంగల్, జమీన్ నినాదం తో ఆదివాసి గిరిజనుల విము క్తి కోసం పోరాడి అమరులైన ఆదివాసి గిరిజనుల అమర వీరులకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది ఇంద్రవెల్లి స్థూపం. ఆదివాసి గిరిజనుల గుండెల్లో చెరగని ఆరక్తపు మరకకు ని లువెత్తు సాక్ష్యం.అడవి బిడ్డల గుండెల్లో మానని గాయం. భూమి.. భుక్తి....విముక్తి..... నినాదంతో తమ హక్కుల "కోసం తుడుం మోగించి పో రాడిన ఆ అడవి బిడ్డలపై కురిసిన తుపాకీ గుండ్ల వర్షా నికి నిలువెత్తు సాక్ష్యమే ఈ ఎరుపు రంగు స్థూపం. ఈ పోరాటంలో పోలీసుల తూటా లకు వందలాది మంది అమా యక అడవి బిడ్డలు అమరు లయ్యారు. ఈ నెత్తుటి గాయా న్ని మిగిల్చిన ఘటనకు నేటి తో 45 ఏళ్లు గడిచాయి.1981 ఏప్రిల్ 20 న జరిగిన ఈ సం ఘటన ఆదివాసి గిరిజనులు గుండెల్లో మాత్రం అది మానని గాయంగానే మిగిలిపోయింది. మరోవైపు ఈ ఘటనకు నిద ర్శనంగా నిలుస్తున్నది ఇంద్ర వెల్లి లోని నిలువెత్తు అమర వీరుల స్మారక స్థూపం. ఈ స్థూపం ఆదారి వెంట వచ్చి పోయే వారికి నాడు జరిగిన సంఘటనలో ఆమరత్వం పొందిన ఆదివాసీ గిరిజన వీ రుల త్యాగాలను గుర్తుచేస్తూ నే ఉన్నది.

**ఆ రోజు అసలు ఏం జరిగింది?**

అసలు ఆరోజు జరి గిందేటి. ఎందుకు వందలాది మంది అమాయక ఆదివాసి గిరిజను లు అమరులయ్యారు? ఆది వాసీ గిరిజనులు చట్టబద్ధ మై న హక్కుల కోసం, రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో గిరిజను లు పోరుబాట పట్టారు. జరుగుతున్న దౌర్జన్యాలను ఎదు రించడం మొదలు పెట్టారు. భూసమస్య పరిష్కారం కో సం తుడుంమోగించి పోరును మరింత ఉధృతం చేశారు. ఇందులో భాగంగా ఇంద్రవెల్లి లో 1981 ఏప్రిల్ 20న బహిరంగ సభ ఏర్పాటు చేశారు.ఆ రోజు సోమవారం, వారాంత పు సంత కూడా కావడం, మ రోవైపు బహిరంగ సభను ఏ ర్పాటు చేయడంతో భారీ సం ఖ్యలో ఆదివాసీ గిరిజనులు ఇంద్ర వెల్లి కి తరలివచ్చారు. తొలుత సభకు అనుమతి నిచ్చిన పోలీసులు ఆతర్వాత ఈ సభకు అనుమతి లేదని భారీగా పోలీసులను మోహరించారు. ఈసభను అడ్డుకునే ప్రయత్నం కూడా చేశారు. సభ జరగకుండా పలు నిషేధాజ్ఞ లు కూడా విధించారు. భారీగా తరలివస్తున్న ఆదివాసి గిరిజ నులను ఎక్కడికక్కడ అడ్డ కు న్నారు. ఇంద్రవెల్లి లో పోలీ సులు 144 సెక్షన్ విధించారు. అయినా ఆదివాసీ గూడాల నుంచి వందలాదిగా తరలి వచ్చిన ఆ అడవి బిడ్డలతో ఇంద్రవెల్లి పూర్తి గా జనసంద్రం గా మారింది. పోలీసులు తు పాకులు ఎక్కుపెట్టి జనాలను అదుపు చేసే ప్రయత్నం చేశా రు. ఈ క్రమంలో పోలీసులు, ఆదివాసీలకు మధ్య మాటా మాటా పెరిగి పరిస్థితి కాల్పు లకు దారితీసింది. అప్పటి ఆ ర్డీవో ఆదేశాల మేరకు పోలీసు లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో . వందలాదిమంది ఆదివాసి గిరిజనులు నేల కొరిగినప్పటికీ అధికారిక లెక్కల ప్రకారం కేవలం13మంది అమాయక ఆదివాసీలు చని పోయినట్లు ప్రభుత్వ రికార్డు ల్లో ఉన్నది. అయితే అంతక న్నా ఎక్కువ మందే మరణిం చారని పౌరహక్కుల సంఘాలు పేర్కొన్నాయి. ఈ కాల్పులతో ఆదివాసి గిరిజనులు చెల్లా చదరం అయి చెట్టు కొ క్కరూ పుట్ట కొక్కరూ పరుగులు తీశారు. ఒక భయానక వాతావరణం నెలకొంది.చాలా మంది గాయాలతో బయట పడ్డారు. అప్పటి నుంచి ఏటా ఏప్రిల్ 20 న ఆదివాసి గిరిజ నులు ఇంద్ర వెల్లి అమ రవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటూ అమరులకు నివాళి అర్పించడం అనవా యితీగా వస్తున్నది.

**అమరుల స్మారకార్థం అడ విలో వెలసిన స్థూపం**

పోలీసుల కాల్పుల ఘటనలో మృతి చెందిన ఆదివాసులు స్మారకార్థం సిపిఐ ఎంఎల్ రైతు కూలి సంఘం ఆధ్వర్యం లో 80 అడుగుల స్థూపాన్ని ని ర్మించారు. కానీ ఆ స్థూపాన్ని 1986 లో కొందరు గుర్తు తెలి యని వ్యక్తులు పేల్చి వేశారు. దీంతో ఆదివాసులు స్థూపం కోసం చేపట్టిన ఆందోళనల ఫ లితంగా మరోసారి 1987లో స్థూపాన్ని నిర్మించారు. ఇక్కడే ఏటా ఏప్రిల్ 20న అమర వీరు లకు నివాళు లు అర్పిస్తున్నా రు. ఏప్రిల్ 20న ఈ ప్రాంతం లో 144 తో పాటు పలు ఆంక్ష లు విధించే వారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆంక్షలను కొంత సడలించడం తో గిరిజన సంఘాలు, ప్రతిని ధులు, ఆదివాసీ గిరిజనులు ఇంద్రవెల్లి స్థూపం వద్దకు వచ్చి నివాళులు అర్పిస్తున్నారు.

**ఈ అమర వీరుల స్థూపం పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి**

ఇంద్ర వెల్లి లోని అమరవీరుల స్థూపంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించా రు. తెలంగాణ సీఎంగా బాధ్య తలను చేపట్టిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇంద్రవెల్లి ఘటనలో అమరులైన వారి కుటుంబా లకు కొంత ఓదార్పు నిచ్చారు. పోలీసుల రికార్డు ప్రకారం 15 మంది అమరవీరుల కుటుంబాలకు ఇంటి స్థలాలను కేటాయించారు. రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేశారు. వీరికి ఐటీడీఏ ద్వారా రుణాల చెల్లింపునకు హామీ కూడా ఇచ్చారు. కొందరికి స్వయం ఉ పాధిని సైతం కల్పించారు. ఇంద్రవెల్లి అమర వీరుల స్థూ పాన్ని స్మృతి వనంగా తీర్చిదిద్దేందుకు ఆస్తూపం చుట్టూ మరో అర ఎకరం భూమి సే కరించి రూ.97 లక్షల నిధుల ను కేటాయించి స్మృతి వనం పనులను పూర్తి చేశారు. స్మృ తివనం పనులు పూర్తి కావ డంతో ఇప్పుడు ఆ ప్రాంతం ఆహ్లాదకరమైన వాతావరణా న్ని తలపిస్తున్నది. ప్రతి సంవ త్సరం అధికారికంగా ఇంద్రవె ల్లి లో అమరవీరుల సంస్మరణ సభను నిర్వహిస్తున్నారు. దీని కి ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎ త్తున ఇంద్రవెల్లికి తరలివచ్చి అమర వీరులకు నివాళులు అర్పిస్తున్నారు. ఇందులో భా గంగా నేడు 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద ఆ దివాసి గిరిజనులు పెద్ద ఎత్తు న నివాళులు అర్పించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సు జాత గుప్తా ని సన్మానించిన డిసిసి అధ్యక్షుడు



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 19, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన ఆర్యవైశ్య భవన ప్రారం భోత్సవానికి వచ్చిన తెలం గాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరే షన్ చైర్మన్ కాల్వా సుజాత గు ప్తాను జిల్లా కాంగ్రెస్ కమిటీ(డి సిసి) అధ్యక్షుడు నరేష్ జాద వ్ ఘణంగా సన్మానించి సత్క రించారు. ఆదివారం ఆదిలా బాద్ లో నూతన ఆర్య వైశ్య సంఘ భవనాన్ని ఆమె ప్రారం భించారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయా నికి వచ్చిన ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతని నరేష్ జాదవ్ శాలు వాతో సన్మానించి పుష్పగు చ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ నరే ష్ జాదవ్ తో పాటు మాజీ టీ పీసీసీ జనరల్ సెక్రెటరీ గంద్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, ఆదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్, బోథ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రెటరీ మందాకిని, కాంగ్రెస్ పార్టీ నాయకు లు కార్యకర్తలు ఉన్నారు.

## ఐక్యతా భావానికి కృషి చేసిన మహనీయుడు శివాజీ మ హారాజ్

మాజీ మంత్రి జోగు రామన్న





**బేల, ఎప్రిల్ 19, (ప్రజా జ్యోతి)** శివాజీ మహారాజ్ దేశభక్తి తో పాటు ఐక్యత భావానికి కృషి కృషి చేశారని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదివారం బేల మండలం కొబ్బయి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతి ష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న ముఖ్యఅతిథిగా పాల్గొని ప్ర త్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, నాయకు లు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామంలో ఉత్సాహభ రిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జోగు రామ న్న మాట్లాడుతూ శివాజీ మ హారాజ్ దేశభక్తి, ధైర్యసాహ సాలకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. అలాగే ధర్మ రక్షణతో పాటు ఐక్యతా భావాన్ని పెం పొందించారని అన్నారు. యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ పొందాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కి ప్రతి ఒక్కరూ కలిసి పనిచే యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాసం నర్సిం గరావు, రౌతు మనోహర్, ఇజ్జ గిరి నారాయణ, సతీష్ పవర్, దేవన్న, తేజోరావు, విపిన్, మనోజ్, సాగర్, కొండ గణేష్, ధమ్మాపాల్, దివిటి రాజు తది తరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి పార్టీ లో చేరిన బోథ్ మాజీ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 19,( ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా బోథ్ మాజీ శాసన సభ్యులు రాథోడ్ బా పూరావు ఇక తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత పార్టీ అక్కున చేరారు. ఇటీవల కాలంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో పని చేసిన బాపూరావు అకస్మాత్తుగా కాంగ్రెస్ పార్టీని వీడి కవిత ఏర్పాటు చేయనున్న పార్టీలో చేరారు. బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణ జాగృతి లో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన రాథోడ్ బాపురావు కు హైద రాబాద్ బంజారా హిల్స్ లోని జాగృతి కార్యాలయం లో ఎ మ్మెల్సీ కల్వకుంట్ల కవిత జాగృతి కండువా కప్పి పార్టీ లోకి సాధారంగా హవ్వానించారు మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపు రావు మొదట ప్రభుత్వ ఉద్యోగి ఉపాధ్యాయునిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన తన ఉద్యోగానికి రాజీ నామా చేసి కెసిఆర్ సమక్షం లో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం. 2014లో జరిగిన ఎన్నికల్లో ఆయన బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టిఆర్ఎస్ పార్టీ తరఫు న గెలుపొందారు.అనంతరం నమ్మకంతో కేసీఆర్ 2018 లో మరోసారి ఆయనకు టికెట్ ఇచ్చి బోథ్ నుంచి మళ్లీ రంగం లోకి దించారు. అయినప్పటికీ బోథ్ నియోజిక వర్గం నుంచి రెండవ సారి ఆయన ఎమ్మె ల్యే గా గెలుపొందారు. అనంతరం రాథోడ్ బాపూ రావు పై అనేక అవినీతి అక్రమాల ఆరో పణలు రావడంతో మూడవ సారి



ఆయనకు పార్టీ అధిష్టా నం టికెట్టును నిరాకరించింది. రెండుసార్లు బోథ్ అసెంబ్లీ ని యోజకవర్గం నుంచి టి ఆర్ ఎస్ పార్టీ నుంచి గెలుపొందా రు. మూడవసారి టిఆర్ఎస్ పార్టీ ఆయనకు టికెట్ నిరాక రించడంతో కొన్ని రోజుల పా టు అదే పార్టీలో కొనసాగి అ నంతరం భారతీయ జనతా పార్టీలో చేరారు. కొన్ని రోజుల పాటు బిజెపిలో కొనసాగిన రాథోడ్ బాపూరావు తిరిగి ఆ పార్టీలో అసంతృప్తికిలోనై కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకు న్నారు. గత సంవత్సర కాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన రాథోడ్ బాపూ రావు తిరిగి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ అ క్కున చేరారు. జాగృతి పార్టీ లో చేరికతో బోథ్ నియోజక వర్గంలో రాజకీయ సమీకర ణాలు అసక్తికరంగా మారాయి.

# కోళ్ల దొంగతనం చేసిన ముగ్గురు అరెస్ట్

**4 క్వింటాళ్ల కోళ్ల దొంగతనం**
**రూ.56,000 విలువైన ఆస్తి తిరిగి స్వాధీనం**
**ఒకరు పరారీలో --- గాలింపు చర్యలు కొనసాగింపు**
**మావల ఎస్సై కే రాజశేఖర్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 19, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలోని దస్నాపూర్ ప్రాంతంలో జరిగిన కోళ్ల దొంగతనం కేసును మా వల పోలీసులు వేగంగా ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. గత 18 న దస్నాపూర్‌లోని సుగుణ చికెన్ సెంటర్ యజమాని కొలపాక సంజీవ్ ఫిర్యాదు మేరకు, రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు షాప్ వె నుక భాగంలో ఉన్న వైర్ మె ష్, టిన్ షీట్లు కట్ చేసి లోపలి కి ప్రవేశించి, సీసీటీవీ వైర్లను ధ్వంసం చేసి సుమారు 4 క్వింటాళ్ల కోళ్ళ (రూ.56,000 విలు వ) అపహరించారు. యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ఎస్ఐ కె. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దర్యాప్తు ప్రారంభించింది. విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఏప్రిల్ 19 న మావాల బైపాస్ వద్ద నిందితు లను పట్టుకొని వారి వద్ద ఉ న్న దొంగిలించిన కోళ్లను స్వా ధీనం చేసుకున్నారు. ఈ మే రకు నిందితులు సయ్యద్ షా రెహాన్ ఉల్ హక్ ఏ అమన్ (31) --- చికెన్ సెంటర్‌లో కార్మికుడు, ఫిరోజ్ ఖాన్ ఏ ఫి రోజ్ (36)--- అదే షాప్‌లో కార్మికుడు,ఎస్కే ముజాహిద్ అలీ (37) --- ఆటో డ్రైవర్, మరొక నిందితుడు ముబీన్ (రిసీవర్) పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు చర్య లు కొనసాగుతున్నాయి.ఎ1, ఎ2లు షాప్‌లో పని చేసిన అ



నుభవంతో అక్కడి బలహీన తలను తెలుసుకుని కుట్ర పన్ని, కోళ్లను దొంగిలించి గుడి హత్నూర్ ప్రాంతానికి అమ్మేం దుకు యత్నించారు. ఇదే వి ధంగా 20 రోజుల క్రితం కూడా ఒకసారి దొంగతనం చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఏప్రిల్ 17 రాత్రి మళ్లీ వైర్ మెష్ కట్ చేసి కోళ్లను ఆటోలో లోడ్ చేసి తరలిస్తున్న సమయంలో పో లీసులు పట్టుకున్నారు.

**స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు**

120 సజీవ కోళ్లు (సుమారు 315 కిలోలు), ఒక హీరో హోం డా ప్లైన్ మోటార్ సైకిల్ (ఎపి01 ఎజి 4543),ఒక ప్యాసింజర్ ఆటో (01 5149) లు స్వాధీనం చేసు కున్నారు.ఈ కేసులో నింది తులపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ ఎస్) సెక్షన్ లు 331(4), 305(ఎ), 317 (2) 3(5) ప్రకారం కేసు నమోదు చేసి, ఆదిలాబాద్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజి స్ట్రేట్ సమక్షంలో హాజరు పర చగా, రిమాండ్‌కు తరలించారు.

## ఆలయాల నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించాలి

మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 19, (ప్రజా జ్యోతి)**ఆలయాల అభి వృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న డిమాండ్ చేశారు. గతంలో కెసిఆర్ ప్రభు త్వం కొత్త ఆలయాల నిర్మాణానికి, ఆలయాల మరమ్మతు లకు ప్రత్యేక నిధులు కేటాయించేదని ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాద్ పట్టణంలో ఆర్యవైశ్య నూతన భవనం నిర్మాణాన్ని పూర్తి చేసుకొని ఆది వారం ఏర్పాటు చేసిన ప్రారం భోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొ దట ఆర్యవైశ్య మహిళా సం ఘం జోగు రామన్న ని ఘనం గా సత్కరించారు. ఆర్యవైశ్య చైర్మన్ సుజాత తో కలిసి భవ నాన్ని ప్రారంభించారు. అనం తరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో జోగు రామన్న మాట్లాడుతూ ఆర్య వైశ్య సంఘ భవన నిర్మాణానికి గత ప్ర భుత్వం 70 లక్షలతో పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. అలాగే ఆల యాల నిర్మాణానికి ప్రభుత్వ నిధులు కేటాయించిందని అన్నారు. అదే తరహాలో బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ప్రభుత్వ నిధులను ఆలయాలకు అందించాలని జోగు డిమాండ్ చేశారు. అన్ని కులాల సంఘ భవణ నిర్మాణాలను పూర్తి చే సుకోవడం జరిగిందన్నారు. రా జకీయ నాయకులు ఎన్నికల అప్పుడే రాజకీయం చేయాలే తప్ప మిగతా సందర్భాలలో ప్రజలకు సేవ చేసేందుకుముం దుకు రావాలని జోగు రామ న్న పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, నారాయణ, యాసం నర్సింగరావు, కొండ గణేష్, దమ్మ పాల్, దేవిటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## భూతాయి లో ఏ ఆర్ కే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**బజార్హత్నూర్ , ఏప్రిల్ 19( ప్రజాజ్యోతి )** అదిలాబాద్ జిల్లా బజహత్నూర్ మండలం భూతాయిలో ఏ ఆర్ కె హాస్పిటల్, జికె మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పి టల్ అదిలాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో గ్రామ ప్రజలకు బీపీ షుగర్ టెస్టులు ఉచితంగా చేశారు. సంబంధించిన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఇందులో సుమారు 200 మంది శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జైతూ పటేల్, ఉప సర్పంచ్ ఎస్.కె రజాక్ , వార్డు సభ్యులు డాక్టర్. రజిత్ కుమార్ ఎంబిబిఎస్ ( జనరల్ లాప్రోస్కోపీ లెజర్) సర్జన్ ) డాక్టర్ అశ్విని రాథోడ్ ( జనరల్ మెడిసిన్) మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్.రజిత్ కుమార్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి ఇంతటి స్పందన రావడం సంతోషకర మని, ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంతో మరుముల గ్రామ ప్రజలకు అవగాహన వస్తుందని, ప్రతి ఒక్క యువతీ యువకులు బిపి షుగర్ టెస్టులు తప్పక చేసుకోవాలని అన్నారు. ఆదివాసి నిరుపేదలకు ఏ సమస్యలు ఉన్న మా హాస్పిటల్ కు రావాలని తక్కువ ఖర్చుతో వైద్యం చేస్తామన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు పై మోడీ వి ముసలి కన్నీళ్లు

డీసీసీ డా నరేష్ జాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 19, (ప్రజా జ్యోతి)** పార్లమెంట్ లో కేంద్రంలో ని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు వీగి పోవడానికి బిజెపి ప్రభుత్వం, మోడీయే కారణమని డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభు త్వం కుట్రతో మహిళా బిల్లు చట్టం ముసుగులో 131 సవ రణతో డీలిమిటేషన్ కేంద్ర పాలిత ప్రాంతాల సవరణ చ ట్టం తీసుకు వచ్చిందని, కేంద్ర ప్రభుత్వ లక్ష్యం మహిళలకు రిజర్వేషన్ తీసుకురావడం కా దని అన్నారు. కుల గణన కా కుండా డిలిమిటేషన్ చట్టం ఎ లా తీసుకొస్తారని అన్నారు. మోడీ బిజెపి నాయకులు మ హిళలకు క్షమాపణ చెప్పా ల్సిందే అని, బిజెపి నాయకు లు మహిళలను ఏ నాడు గౌర వించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గతంలో మహిళలకు స్థానిక సంస్థల్లో 33% రిజర్వేషన్ తీసుకొచ్చిం దని, మహిళను దేశ ప్రధాని చేసిందని, పార్టీ అధ్యక్షు రాలిగా, రాష్ట్రపతిగా,లోక్ సభ స్పీకర్ గా, అనేక రాష్ట్రాల ము ఖ్యమంత్రులుగా మహిళలకు ప్రాధాన్యతను ఇచ్చిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం లో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మద్దతు తెలుపు తుందని, అలా కాకుండా మ హిళా రిజర్వేషన్ చట్టం ముసుగులో డీలిమిటేషన్ కుమిడి పెడితే కాంగ్రెస్ పార్టీ సహక రించదని అని తెలిపారు. నిజంగా మోడీకి బీజేపీకి చిత్త శుద్ధి ఉంటే కేవలం మహిళల కు రిజర్వేషన్ కల్పించే చట్టా న్ని తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు మాజీ టీపీ సీసీ జనరల్ సెక్రెటరీ గండ్రత్ సుజాత, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, మా జీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధ న్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ జన రల్ సెక్రటరీ గౌలి సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీలు సిరా జుద్దీన్, మందాకిని, సంగీత, కాంగ్రె స్ సీనియర్ నాయకులు షబానా, రాజ్ మొహమ్మద్, మొయి నుద్దీన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేకంగా దాబాలలో మద్యం సేవించినందుకుగాను నలుగురిపై కేసు

అనుమతించిన యజమాను లపై సైతం కేసు నమోదు

ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

దాబా యజమానులు మద్యం సేవించిన వ్యక్తులపై కేసు నమోదు

రాజ్ దాబా, ఫుడ్ విల్లా దాబా యజమానులపై కేసులు

రెండు బాటిల్ మద్యం స్వాధీనం ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 19, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చందా° గ్రామం వద్ద గల రాజ్ ధాబా, ఫుడ్ విల్లా దాబాలలో అక్ర మంగా మద్యం అమ్ముతూ మ ద్యం తాగే విధంగా ప్రోత్సహిం చినందుకు గాను యజమానులు చాందా రాకేష్, లంక ప్రవీ ణులపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు చేయడం జరిగిందని సీఐ కె ఫణిదర్ తెలిపారు. అదేవి ధంగా దాభాలలో మద్యం సేవించినందుకుగాను ఆదిలా బాద్ పట్టణానికి చెందిన దేవి డ్, ప్రమోద్, రవికృష్ణ, సంజీవ్ అనే నలుగురిపై సైతం కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రెండు ఘటనలలో రెండు మద్యం బాటిళ్ల ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. దాబాలలో మద్యం సేవించడానికి ఎలాంటి అనుమతులు లేవని, చట్ట వ్యతిరేకంగా ధాబాలలో మద్యం అమ్మిన, సేవించిన వారిపై సైతం కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.

## 22 న న్యూఢిల్లీ ఇందిరా భవన్ లో ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం.



**ఖానాపూర్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** ఏప్రిల్ 22న్యూఢిల్లీ లో ఆదివాసి కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం జరగనున్నట్లు ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఏఐసీసీ. ఓబీసీ. ఎస్సీ. ఎస్టీ. మైనార్టీ. కోర్డినేటర్ కొప్పుల. రాజు ఆల్ ఇండియా ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ విక్రాంత్ బురియ అధ్యక్షతన నిర్వహించ నున్న సమావేశానికి వివిధ రాష్ట్రాల చైర్మన్ లు జిల్లా చైర్మన్ లు రాష్ట్రాల కార్యవర్గ సభ్యులు నేషనల్ ఆదివాసీ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు హాజరు అవుతారని అన్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని గోవిందునాయక్ కోరారు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

: సిఐ రమేష్, - ఎస్సై ఇమ్రాన్ ఖాన్



**నేరడిగొండ ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి** :మండలంలోని కుమారి గ్రామంలో ఆదివారం రోజున సైబర్ నేరాలు, రోడ్డు భద్రత మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ పై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ రమేష్,ఎస్సై ఇమ్రాన్ ఖాన్ పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను రకరకాలుగా మోసం చేస్తున్నారని, గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, ఓటిపి వివరాలను ఎవరికీ తెలపవద్దని కోరారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం రోడ్డు భద్రత గురించి వివరిస్తూ.. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. యువత వేగంగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి, వాటర్ ప్లాంట్ చైర్మన్ చంద్ర సోమ్ రావు, వార్డు సభ్యులు గ్రామస్తులు, యువకులు, మహిళలు మరియు చిన్నలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడర్న్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను విద్యార్థులు, యు వత సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా




**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 19, (ప్రజా జ్యోతి)** మోడర్న్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిపాలన, ఆదిలాబాద్ కళా అకాడమీ సహకారంతో ఆధ్వర్యంలో స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో ఈ నెల 24న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఈ కా ర్యక్రమం ద్వారా విద్యార్థులు, యువత భవిష్యత్తు ఉపాధి అవకాశాలను అర్థం చేసుకొని, ఆధునిక ప్రపంచానికి అవ సరమైన నైపుణ్యాలను అభి వృద్ధి చేసుకోవడానికి సహా యపడుతుందని తెలిపారు. అదేవిధంగా కెరీర్ అవగాహ న, నైపుణ్య మార్గదర్శనం, ఆ త్మవిశ్వాస పెంపు, ఉద్యోగ సిద్ధత పై పట్టు సాధించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు, యువత, తప్పనిసరిగా హాజరవ్వాలని, హాజరయ్యే వారు తమతో నోట్బుక్, పెన్ తీసుకురావాలని సూచించారు. అర్హత కలిగిన విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రకట నలో కలెక్టర్ కోరారు.

# పచ్చని చెట్లు... నినాదమేనా? అమలులో శూన్యం!

## సుందరీకరణకు మొక్కలు నాటినా సంరక్షణలో నిర్లక్ష్యం

## పాత బోర్డులు, జరిమానా హెచ్చరికలు కాగితాలకే పరిమితం

**మంచిర్యాల, 19,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** "పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" అంటూ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన బోర్డులు పట్టణంలో అనేక చోట్ల కనిపిస్తున్నాయి. అయితే ఆ నినాదం అమలులో మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. చెట్లు నాటడమే గానీ, వాటి సంరక్షణపై దృష్టి లేకపోవడంతో అవి వాడిపోయి ఎండిపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌గా రూపుదిద్దుకున్నప్పటికీ, ఇంకా పలుచోట్ల పాత "పురపాలక సంఘం" బోర్డులే దర్శనమిస్తున్నాయి. మరోవైపు "ప్లాస్టిక్ మరియు చెత్త నిషేధం ఉల్లంఘిస్తే రూ.500 నుంచి రూ.5,000 వరకు జరిమానా" అంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా, అవి కేవలం చూపు కోసమే అన్నట్లుగా పరిస్థితి ఉంది. పట్టణంలో పలుచోట్ల చెత్త కుప్పలు పేరుకుపోవడం ఈ నిర్లక్ష్యానికి నిదర్శనం.పట్టణ సుందరీకరణ పేరుతో ప్రధాన రహదారుల మధ్య డివైడర్లు ఏర్పాటు చేసి, పూల మొక్కలు, అలంకార మొక్కలు నాటారు. ముఖ్యంగా గరిమెళ్ల ఓవర్ బ్రిడ్జి నుంచి గోదావరి రోడ్డువరకు ఏర్పాటు చేసిన డివైడర్లు ఒకప్పుడు ఆకర్షణీయంగా కనిపించేవి. కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సంరక్షణ లోపం, నిర్లక్ష్యం కారణంగా ఎక్కువ శాతం మొక్కలు వాడిపోయాయి.ఇంకా కొంతమంది వ్యాపారస్తులు అనుమతులు లేకుండా డివైడర్లపై బోర్డులు ఏర్పాటు చేయడం, ప్రజలు ఒకవైపు నుంచి మరోవైపు




వెళ్లేందుకు డివైడర్ల మీదుగా నడవడం వల్ల మొక్కలు నలిగిపోతున్నాయి. వైన్స్, కిరాణా దుకాణాలు తదితర వ్యాపార కార్యకలాపాల కారణంగా ఆప్రాంతంలో చెత్త పేరుకుపోవడం కూడా గమనార్హం.చెత్త వేయకుండా జరిమానాలు విధిస్తామని హెచ్చరికలు ఉన్నా, వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. స్థానికులు కూడా బాధ్యతగా వ్యవహరించకపోవడంతో పరిస్థితి మరింత దిగజారుతోంది. దీంతో "పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" అనే నినాదం కేవలం మాటలకే పరిమితమైందని ప్రజలు విమర్శిస్తున్నారు.ఇలాంటి పరిస్థితులకు ఎవరు బాధ్యులనే ప్రశ్న తలెత్తుతోంది. మున్సిపల్ అధికారులు పర్యవేక్షణలో విఫలమ య్యారా? లేక ప్రజల నిర్లక్ష్యమే కారణమా? అన్న చర్చ సాగుతోంది. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగం మేలుకొని సుందరీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతి లేకుండా బోర్డులు ఏర్పాటు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని, కొత్తగా మొక్కలు నాటి వాటిని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రస్తుత ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మేయర్ ధర్ని మధుకర్, కమిషనర్ జి. అన్వేష్ పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నప్పటికీ, ఇలాంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకుంటే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు పొందే అవకాశముందని ప్రజలు భావిస్తున్నారు.మరి ఈ అంశాలపై అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

# 12వ వేతన సవరణ కమిటీ (జేబీసీసీఐ)ను వెంటనే ఏర్పాటు చేయాలి

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ

## ఏబికెఎంఎస్ (బీఎంఎస్) కార్యదర్శి పి. మాధవ్ నాయక్

**మంచిర్యాల, 19 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (ఏబికెఎంఎస్-- బీఎంఎస్) ఆధ్వర్యంలో శనివారం కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్‌షాప్ వద్ద గేట్ మీటింగ్ ను నిర్వహించారు. 12వ వేతన సవరణ కమిటీ (జేబీసీసీఐ)ను వెంటనే ఏర్పాటు చేసి నోటిఫికేషన్ జారీ చేయాలని ఈ సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి పిట్ సెక్రటరీ భూపతి రాజు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కార్యదర్శి పి. మాధవ్ నాయక్ మాట్లాడు తూ, 11వ వేతన కమిటీ గడువు 30, జూన్,2026 తో ముగియనున్నందున, 1, జూలై, 2026 నుంచి అమలులోకి వచ్చేలా 12వ వేతన సవరణ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు.భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) రాజకీయాలకు అతీతంగా కార్మిక హక్కుల కోసం పోరాడుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి లేఖ పంపినట్లు తెలిపారు . దేశవ్యాప్తంగా వారం రోజులపాటు బొగ్గు గనుల ప్రాంతాల్లో గేట్ మీటింగ్‌లు నిర్వహిస్తూ ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే సింగరేణి సంస్థలో ఉత్పత్తి తగ్గడానికి, కొత్త గనులు రాకపోవడానికి కొన్ని కార్మిక సంఘాల వైఖరి కారణమని విమర్శించారు. గతంలో బొగ్గు గనుల వేలంలో పాల్గొనకపోవడం వల్ల సంస్థకు నష్టం కలిగిందని పేర్కొన్నారు. బొగ్గు గనుల వేలం



ద్వారా కొత్త గనులు పొందడమే లాభదాయకమని బీఎంఎస్ 2020 నుంచే చెబుతోందని గుర్తుచేశారు.ఇక సింగరేణికి రావలసిన సుమారు రూ. 53 వేల కోట్ల బకాయిలను ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థల నుంచి వసూలు చేయడంలో కొన్ని సంఘాలు విఫలమ య్యాయని ఆరోపించారు. రెండు సంవత్సరాలుగా కార్మిక సమస్యలపై స్పందన లేకుండా ఉన్న ఏఐటీయూసీ గుర్తింపు సంఘం ఇప్పుడు ఆందోళనల పేరుతో కార్మికు లను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు బి. రాంసింగ్, కార్యదర్శి మారేపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి. భీమా, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వీర కుమార్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సంగం చందర్, అల్లి ప్రకాష్, రాజమౌళి, ఇంపనూరి నాగేశ్వరరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నంది రామయ్యను పరామర్శించిన నాయకులు



**ఖానాపూర్, ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి )**గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్యను పలువురు నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల సక్కరం శ్రీనివాస్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కరిపే శ్రీనివాస్ లు రామయ్య నివాసానికి వెళ్లి ఆదివారం పరామర్శించారు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## నేడు (సోమవారం)' ప్రజావాణి' రద్దు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 19, (ప్రజా జ్యోతి)**జిల్లాలో ప్రస్తుతం కొనసాగు తున్న సంక్షేమ వారోత్సవాలు, వివిధ అధికారిక కార్య క్రమాల నేపథ్యంలో, నేడు (సోమవా రం) కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన 'ప్రజావాణి' కార్యక్ర మాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారోత్సవాల నిర్వహణలో అధికార యంత్రాంగమంతా నిమగ్నమై ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.తదుపరి సోమవారం ప్రజావా ణి కార్యక్రమం యథావిధిగా నిర్వ హించబడుతుందని, అర్జీదారు లు ఈ విషయాన్ని గమనిం చాలని కలెక్టర్ సూచించారు.

## మాలలను చులకనగా చూస్తున్న ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలి.



**జన్నారం, ఏప్రిల్19 (ప్రజాజ్యోతి)** మాల కులస్తులను చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని మాల సంఘం నాయకులు అన్నారు.ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాలల ఐక్యత వర్ధిల్లాలని, మండలంలోని ప్రతి గ్రామములోని మాల సభ్యులందరూ ఒకతాటిపై ఉండి, మన సమస్యల గురించి ఏకమై పరిష్కరించుకోవాలని సూచించారు.ఏ సమస్య వచ్చినా ఇతరుల దగ్గరికి వెళ్లకుండా మన సమస్యలను మనమే మాల సంఘం ద్వారా పరిష్కరించుకునేందుకు అందరూ కలిసికట్టుగా ఉండాలని వారు కోరారు. ప్రభుత్వము మన మాలలంటే చాలా చులకనగా చూస్తున్నారు. కాబట్టి ఇతర సంఘాల మాదిరిగా మనం కూడ ఐకమత్యంగా ఉండి,ఏ ఉద్యమానికైనా సిద్ధంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బొట్ల సంజీవ్, అక్క వత్తుల దేవయ్య ,పిట్ట రాజారావు, గద్దల పవన్ కుమార్,నల్ల తిరుపతి ,మేకల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు

: గ్యాస్ స్టవ్ పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించినసిర్పూర్ ఎమ్మెల్యే.



**బెజ్జూర్ ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ రేంజ్ లోని ఇందిరగాం, జై హిందూపూర్ గ్రామాల గ్రామాలకు గిరిజనులకు గ్యాస్ స్టవ్వులను సిరిపూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న గ్యాస్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడవులను నరకవద్దని ప్రభుత్వం ఇచ్చే ఉచిత గ్యాస్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అటవీశాఖ సేవా కార్యక్రమాలు చేపడుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బెజ్జూర్ రేంజ్‌లోని సుష్మిర్ ,గొర్రెగూడ గ్రామాలకు 20, జైహిందూపూర్ గ్రామాల ప్రజలకు 20, గ్యాస్ స్టవ్లు అందజేశారు. అటవీ సిబ్బందికి టూల్ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డిఎఫ్ ఓ నీరజ్ కుమార్ టీబ్రీవాల్, కాగజ్నగర్ ఎండిఓ అప్పయ్య, ఐఎఫ్ఎస్ ఆఫీసర్ భార్గవ్, బెజ్జూర్ రేంజ్ అధికారి ముసవీర్, డిప్యూటీ రేంజ్ అధికారి శ్రావణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు మండలాల్లో అటవీ శాఖ సేవలు

ఇండక్షన్ స్టవ్‌లు, గ్యాస్ సిలిండర్లు, సోలార్ లైట్లు పంపిణీలి



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పెంచికల్పేట్, బెజ్జూర్, చింతలమానేపల్లి, సిర్పూర్ మండలాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులను సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు, డీఎఫ్ఓ నీరజ్ కుమార్ టిబ్రేవాల్ ఆదివారం ప్రారంభించారు. పెంచికల్పేట్ రేంజ్ పరిధిలోని అగరగూడ, గుండెపల్లి గ్రామాల్లో ఎలక్ట్రిక్ ఇండక్షన్ పొయ్యిలు పంపిణీ చేసి, గుండెపల్లిలో సోలార్ హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. బెజ్జూర్ రేంజ్ ఇందిర్గాంలో గ్యాస్ సిలిండర్లు, ఇండక్షన్ పొయ్యిలు పంపిణీ చేశారు. చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలో భీమన్న గుడి వద్ద చేతిపంపును, సిర్పూర్ రేంజ్ హుడ్కిలిలో చేతిపంపును ప్రారంభించి ఇండక్షన్ పొయ్యిలు అందజేశారు. పునరుద్ధరించిన సిర్పూర్ రేంజ్ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో చేతిపంపులు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మహిళలకు గ్యాస్ సిలిండర్లు, ఇండక్షన్ పొయ్యిలు పంపిణీ చేసిన అటవీ అధికారులను అభినందించారు. వన్యప్రాణులు, అటవీ సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ అధికారి భార్గవ్ కుమార్, ఎస్డీఓ అప్పయ్య, ఎఫ్ఆర్ఓలు అనిల్ కుమార్, శ్రావణ్, ముసవీర్, ప్రవీణ్ కుమార్, భాజపా జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు

## జాంబుల్దారి జేపీఎల్ కప్ విట్టల్ జట్టుకే

యువత భాగస్వామ్యంతో విజయవంతమైన టోర్నీ

ఫైనల్ మ్యాచ్‌కు భారీగా హాజరైన గ్రామస్తులు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి** జాంబుల్దారి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన జేపీఎల్ సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. గర్పూల్స్ గ్రౌండ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను తిలకించేందుకు గ్రామస్తులు భారీగా తరలివచ్చారు. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోటీలో యూపీఏ సర్పంచ్ కింగ్స్ (విట్టల్) జట్టు విజేతగా నిలిచింది. పీకే సర్పంచ్ వారియర్స్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. కార్యక్రమానికి సర్పంచ్ కుమ్రం పవన్ కుమార్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గర్పూల్ నారాయణ, ఉప సర్పంచ్ జి. విట్టల్, గ్రామ పటేల్ వడ్డె రవీందర్, మాజీ సర్పంచ్ గుండి రాజయ్య, మాజీ ఉప సర్పంచ్ బి. దివాకర్, వార్డు మెంబర్ ముచినేని హరిత హాజరయ్యారు.గ్రామ పెద్దలు బి. విజయ్ కుమార్, ఎన్. రామ్, ఎస్. పోచ్చు, ఎన్. వసంతు, బి. శ్రీహరి విజేతలను అభినందించారు. యువత, క్రీడాకారుల చురుకైన భాగస్వామ్యంతో టోర్నమెంట్ విజయవంతమైందని, గ్రామ ప్రజల సహకారం కీలకమని నిర్వాహకులు తెలిపారు

## గిరిజన గ్రామాల్లో గ్యాస్ స్టవ్‌ల పంపిణీ

సిర్పూర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ



**బెజ్జూర్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి** బెజ్జూర్ రేంజ్ పరిధిలోని ఇందిరగాం, జైహిందూపూర్ గ్రామాల గిరిజనులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో గ్యాస్ స్టవ్‌లను సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అటవీ శాఖ అందిస్తున్న గ్యాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని, అడవులను నరకవద్దని కోరారు. ప్రభుత్వం ఇచ్చే ఉచిత గ్యాస్‌లను వినియోగించి అటవీ సంరక్షణకు సహకరించాలని సూచించారు. అటవీ శాఖ పలు సేవా కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.బెజ్జూర్ రేంజ్ పరిధిలోని సుష్మిర్, గొర్రెగూడ గ్రామాలకు 20, జైహిందూర్ గ్రామానికి 20 గ్యాస్ స్టవ్‌లను అందజేశారు. అటవీ సిబ్బందికి టూల్ కిట్లను కూడా పంపిణీ చేశారు.కార్యక్రమంలో జిల్లా డీఎఫ్ఓ నీరజ్ కుమార్ టీబ్రీవాల్, కాగజ్‌నగర్ ఎండీఓ అప్పయ్య, ఐఎఫ్ఎస్ అధికారి భార్గవ్, బెజ్జూర్ రేంజ్ అధికారి ముసవీర్, డిప్యూటీ రేంజ్ అధికారి శ్రావణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## వయోజన విద్యా కేంద్రానికి శ్రీకారం

చదువుతోనే సామాజిక మార్పు: ఎంఈఓ

యానిమేటర్లకు పుస్తకాలు, కిట్ల పంపిణీ



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలోని నవజీవన్ ప్రార్థన మందిరంలో శనివారం 'గ్రామ అక్షరాస్యత పునరావాస కార్యక్రమం, వయోజన విద్యా కేంద్రం' ఘనంగా ప్రారంభమైంది. లిటరసీ ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో న్యూ లైఫ్ ఫెలోషిప్ మినిస్ట్రీస్ ట్రస్ట్ ఫౌండర్, ప్రెసిడెంట్ పాస్టర్ బి. జయరాజ్, జనరల్ సెక్రెటరీ బి. నిఖిల్ రాజ్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.మండల విద్యాశాఖ అధికారి సుభాష్, సర్పంచ్ పోచయ్య, ఉప సర్పంచ్ లక్ష్మి, వార్డు మెంబర్ జావీద్ ముఖ్య అతిథులుగా హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. అక్షరాస్యత లేని సమాజమే దేశాభివృద్ధికి నిదర్శనమని, పరధాన్, గోండి కమ్యూనిటీ ప్రజల కోసం ఈ కార్యక్రమాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. చదువుతోనే సామాజిక మార్పు సాధ్యమని, 100% అక్షరాస్యత సాధించడమే లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా యానిమేటర్లకు పుస్తకాలు, స్టేషనరీ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యూ లైఫ్ మినిస్ట్రీస్ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాదంపల్లి గోదావరి తీరంలో పంది గోలీలు కొరికి గేదెలకు తీవ్ర గాయాలు



**జన్నారం,ఏప్రిల్20(ప్రజాజ్యోతి)** వన్యప్రాణుల వేట కోసం అమర్చిన పంది గోలీలు కొరకడంతో మూడు గేదెలకు తీవ్ర గాయాలైన ఘటన జన్నారం మండలం బాదంపల్లి గోదావరి రేవు వద్ద చోటుచేసుకుంది. బాదంపల్లి గ్రామానికి చెందిన పశువుల కాపర్లు దుమల్ల కేశన్న, దుమల్ల నారాయణ, గొట్ల లింగన్న గ్రామానికి చెందిన రైతులకు సంబంధించిన గేదెలను మేత కోసం గోదావరి నది తీర ప్రాంతానికి తీసుకెళ్లారు.ఆ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు వన్యప్రాణుల వేట కోసం అమర్చిన పంది గోలీలను గ్రామానికి చెందిన మల్లెపల్లి శంకరయ్య, గడిపెల్లి నర్సయ్య, సామల్ల రాజన్నలకు చెందిన మూడు గేదెలు వాటిని ఆహారంగా భావించి పొరపాటున నోట కొరకడంతో అవి పేలిపోయాయి.దీంతో ఆ మూడు గేదెల మూతి, ముఖ భాగం నుజ్జునుజ్జు అయి తీవ్రంగా గాయపడ్డాయి.విషయం తెలుసుకున్న పశువుల కాపర్లు వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించారు.గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్థానిక ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ మధ్యాహ్నం ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మూడు గేదెలకు మూతి భాగం నుజ్జునుజ్జు అయి తీవ్ర గాయాలయ్యాయని వాటికి చికిత్స నిమిత్తం పశు వైద్యశాలకు తరలించామని ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.వన్యప్రాణుల వేట కోసమే పంది గోలీలు అమర్చి ఉంటారని అనుమానిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఎవరైనా వేట కోసం పంది గోలీలను అమరిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ ఇండక్షన్ పొయ్యిలు, గ్యాస్ సిలిండర్లు

**ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ అనంతరం చేతి పంపులను సోలార్ లైట్లను ప్రారంభించిన**

**సిర్పూర్(టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ రావు: పాల్గొన్న డిఎఫ్ఓ నీరజ్ కుమార్ టిబ్రేవాల్:**



**ఏప్రిల్ 19, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) రేంజ్ పరిధిలోని హుడ్కిలి గ్రామంలో ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన చేతి పంపును ప్రారంభించిన సిర్పూర్ (టి)ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు తదనంతరం ఎలక్ట్రిక్ ఇండక్షన్ పొయ్యి లను పంపిణీ చేశారు. అనంతరం పునరుద్ధరించిన సిర్పూర్ (టి) రేంజ్ ఆఫీసును ప్రారంభించారు ఈ సందర్భంగా ఐఎఫ్ఎస్ అధికారి భార్గవ్ కుమార్, ఎఫ్టిఓ అప్పయ్య, డీఎఫ్ఓ నీరజ్ కుమార్ టిబ్రేవాల్, ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ లతో కలిసి సిర్పూర్ (టి) శాసనసభ్యులు పాల్వాయి హరీష్‌రావు మాట్లాడుతూ... ఫారెస్ట్ అధికారుల చొరవతో మారుమూల ప్రాంతాల్లో చేతిపంపులు, సోలార్ లైట్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా మహిళలకు గ్యాస్ సిలిండర్లు, ఎలక్ట్రిక్ ఇండక్షన్ పొయ్యి లను పంపిణీ చేసి వారికి చేదోడుగా నిలిచి సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉంటున్న అటవీ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణ,,అడవి సంరక్షణలో ప్రజలందరూ భాగస్వా ములు కావాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా పెంచికల్పేట్, బెజ్జూర్, చింతలమానేపల్లి, మండలాలలో ఫారెస్ట్ శాఖ వారి సౌజన్యంతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. పెంచికల్పేట్ రేంజ్ పరిధిలోని అగర్ గూడ, గుండెపల్లి గ్రామాల్లో ఎలక్ట్రిక్ ఇండక్షన్ పొయ్యిలను పంపిణీ చేసి, గుండెపల్లి గ్రామంలో సోలార్ హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. అదే విధంగా బెజ్జూర్ రేంజ్‌లోని ఇందిర్గాం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్యాస్ సిలిండర్లు, ఎలక్ట్రిక్ ఇండక్షన్ పొయ్యిలు వివిధ గ్రామాల ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం చింతల మానేపల్లి మండలం డబ్బా గ్రామంలో భీమన్న గుడి వద్ద చేతి పంపును ప్రారంభించి ఎలక్ట్రికల్ ఇండక్షన్ పొయ్యిలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ అధికారి భార్గవ్ కుమార్, ఎఫ్టీఓ అప్పయ్య, ఎఫ్ఆర్ఓలు అనిల్ కుమార్, శ్రావణ్, ముసవీర్, ప్రవీణ్ కుమార్, డీఆర్ఓ శశిధర్ బాబు, ఎంపీడీఓ మహేందర్ రెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, ఫారెస్ట్ సిబ్బంది, సర్పంచ్లు అల్లూరి రాజేశ్వరి రాజు, కోంద్ర సులోచన, పొట్టే ఉమ మహేష్, బొట్టుపల్లి కృష్ణవేణి హరీష్, వడ్డేపల్లి లావణ్య శ్రీనివాస్, డోంగ్రి సంతోష్, రామ్టెంకి శవంత బాయి, ఉప సర్పంచ్లు కుడ్మెత తిరుపతి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బయటకు వస్తుండు అంటే వణికిపోతున్నారు : మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ జగిత్యాల సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళుతూ మార్గమధ్యలో కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఆగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 20 వ తేదీన జగిత్యాలలో కేసీఆర్ సభ ఘనంగా జరుగుతదన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదు.. ప్రజల్లోకి రావడలేదని పదేపదే ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారు. కేసీఆర్ బయటకు వస్తుండు అంటే వణికిపోతున్నారు . కేసీఆర్ జగిత్యాల సభ రోజే రైతు బంధు నిధులు విడుదల చేయడం, మేడిగడ్డ రిజర్వాయర్ సందర్శన ఎందుకు..? అని ప్రశ్నించారు. పదేండ్ల కేసీఆర్ పాలన దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గది. రైతులకు పంట పెట్టుబడి క్రింద ఎకరానికి రూ.10 వేలు చొప్పున రైతుబంధు సాయం అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. ఆడబిడ్డ పెండ్లికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు కేసీఆర్ ప్రభుత్వం అందించింది. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టి లో ఉంచుకొని పని చేసింది కేసీఆర్ ప్రభుత్వం. కేసీఆర్ అప్పులు చేశారని విమర్శించే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాలలో 3.50 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజలకు ఏం చేశారో చెప్పాలి. తెలంగాణ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్ట్, కొండపోచమ్మ, మల్లన్న సాగర్ వంటి రిజర్వాయర్లను నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించాం. జిల్లాకు ఒక కలెక్టరేట్ భవన సముదాయం, జిల్లాకో మెడికల్ కాలేజీలు నిర్మించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు అని చెప్పి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చాక హామీల అమలును మరిచిందన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామన్నారు ఒక్కరికైనా ఇచ్చారా..? మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం ఇస్తామన్నారు.. ఏమైంది ? అని ప్రశ్నించారు

## జీవన్ రెడ్డి బాటలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ నేతలు.. మరో 25 మంది బీఆర్ఎస్‌లోకి

**హైదరాబాద్ :** బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస పాలనపై విసుగు చెందిన ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా గ్రామాలకు చెందిన 25 మంది కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్లగులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలోనే కార్యకర్తలకు సరైన గౌరవం లభిస్తుందన్నారు. పార్టీలో చేరిన ప్రతికార్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఓసీపీ-2లో ఓవర్ బర్డెన్ పనులు అడ్డుకున్న రాజపూర్ గ్రామస్తులు

**రామగిరి :** సింగరేణి అర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసీపీ-2 ప్రాజెక్ట్‌లో జరుగుతున్న ఓవర్ బర్డెన్ (ఒబీ) పనులను రాజపూర్ గ్రామస్తులు ఆదివారం అడ్డుకున్నారు. ప్రాజెక్ట్‌లో భాగంగా సీ-5 కాంట్రాక్ట్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్వారీ పనుల సమయంలో జరుగుతున్న బ్లాస్టింగ్ కారణంగా భారీగా దుమ్ము, ధూళి వ్యాపిస్తున్నదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దుమ్ము కారణంగా గ్రామంలో శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయని, రోజువారీ జీవనం దెబ్బతింటోందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలపై కూడా ధూళి పడుతూ నష్టాలు కలుగుతున్నాయని రైతులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా పనులు కొనసాగిస్తున్నారని ఆరోపిస్తూ, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు పనులు నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## సిర్పూర్(టి)లో ఓ మహిళ పై లైంగిక వేధింపులు

**సీఐ సంతోష్ కుమార్ పరిశీలనలో ఉంది**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం ఎస్సై డి. సాగర్**

**ఏప్రిల్ 19, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలనికి చెందిన ఓ మహిళపై లైంగిక వేధింపు లకు పాల్పడిన స్థానిక వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి.సాగర్ తెలిపారు. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒకరిపై లైంగిక వేధింపుల ఆరోపణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని ఎస్ఐ సాగర్ అన్నారు. బాధితురాలి వివరాలు గోప్యంగా ఉంచామని అన్నారు. ఈ కేసు సిఐ సంతోష్ కుమార్ పరిశీలనలో ఉందని అన్నారు. చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటా మని ఎస్సై సాగర్ తెలిపారు.

## రాజంపేట నవజీవన్ ప్రార్థన మందిరం నందు గ్రామ అక్షరాస్యత పునరవస

**కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ విద్యా వంతులు కావాలనే లక్ష్యంతో**

**లిటరసీ ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో వయోజన విద్యా కేంద్రం ప్రారంభం:**

**న్యూ లైఫ్ ఫెలోషిప్ మినిస్ట్రీస్ ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్, జయరాజ్ జనరల్ సెక్రెటరీ నిఖిల్ రాజ్:**



**ఏప్రిల్ 19, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రాజంపేట గ్రామ పంచాయతీలో నవజీవన్ ప్రార్థ న మందిరము నందు ఘనంగా గ్రామ అక్ష రాస్యత పునరావాస కార్యక్రమం నిర్వ హించారు. అదేవిధంగా నిరక్షరాస్యత లేని సమాజ మే దేశాభివృద్ధికి నిదర్శనమని, ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు (విద్యావంతులు) కావా లనే లక్ష్యంతో 'లిటరసీ ఇండియా ట్రస్ట్'ఆధ్వర్యం లో వయోజన విద్య కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యాన్ని న్యూ లైఫ్ ఫెలోషిప్ మినిస్ట్రీస్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ పాస్టర్ బి. జయరాజ్, జనరల్ సెక్రెటరీ పాస్టర్ బి నిఖిల్ రాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం వీరి పర్యవేక్షణలో నిర్వ హించబడింది. ఈ కార్య క్రమంలో ఆసిఫాబాద్ మండల ఎంఈఓ సుబాష్ రాజంపేట గ్రామ సర్పంచ్ పోచయ్యా , ఉప సర్పంచ్ లక్ష్మీ, రాజంపేట వార్డు మెంబర్ జావీద్ స్థానిక వార్డు మెంబర్ లతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సుభాష్ మాట్లాడుతూ, ముఖ్యంగా పరధాన్ , గోండి కమ్యూనిటీ ప్రజల కోసం ఈ అక్షరాస్యత కార్యక్రమాన్ని రూపొందిం చడం అభినందనీయమని అన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. పరధాన్,గోండు, కమ్యూనిటీలో 100% అక్షరాస్యత సాధించడమె దీని లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అక్షరాస్యత కార్యక్రమానికి అవసరమైన పుస్తకాలు, స్టేషనరీ కిట్‌లను అతిథుల చేతుల మీదుగా యానిమేటర్లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ లైఫ్ మినిస్ట్రీస్ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.